# కనువిప్పు

కె.వి. సుమలత

తేజ పేరుతో అర్చన చేయించి గుడిలో నుండి బయటకు వస్తూ పర్సులో నుండి చిల్లర డబ్బులను చేతిలోకి తీసుకుంది మౌనిక. గుడి బయట కూర్చున్న అడుక్కునేవారంతా ఆనందంతో విప్పారిన ముఖాలతో తమ సత్తుపళ్లాలను ముందుకు చాపారు. కొన్ని సంవత్సరాలుగా అది వారికి అలవాటయిపోయింది. ప్రతి శనివారం మౌనిక గుడికి వస్తుంది. అలాగే భిక్షగాళ్లందరకూ చిల్లర వేయడం కూడా మానదు. అలవాటు ప్రకారంగా డబ్బులు వేస్తూ వెళ్తున్న మౌనిక దృష్టి చివరగా కూర్చున్న భిక్షగత్తె మీద పడింది.

పళ్లెం పట్టుకున్న చెయ్యి వణుకుతోంది. ముఖంవైపు చూసింది. ఆమె తల వంచుకుంది. ముందెన్నడూ ఆమెను చూడలేదు అనుకుని పళ్లెంలో నాణెం వేసింది. 'అడుక్కు తినేదానిలా లేదు, ఏమి కష్టం వచ్చిందో పాపం' అనుకుంటూ రోడ్డుమీదకొచ్చి ఆటో ఎక్కింది. మౌనిక మనసు ప్రశాంతంగా లేదు. గుడికి వచ్చినా ఆలోచనలు అత్తగారిమీదే ఉన్నాయి.

మౌనిక అత్తగారు జానకమ్మకి శ్రీరామ్ ఒక్కడే కొడుకు. శ్రీరామ్ గర్భంలో ఉండగానే కృష్ణ పుష్కరాలకు స్నానానికి వెళ్లినప్పుడు నీటి ప్రవాహంలో ఆమె భర్త కొట్టుకుపోయాడు. అబార్షన్ చేయించి మరలా వివాహం చేసి ఆమె జీవితానికి మరో దారి ఏర్పరుద్దామని ఆమె తల్లిదండ్రులు ఎంత ప్రయత్నించినా జానకమ్మ ఒప్పుకోలేదు. తమ ప్రేమకు ప్రతిఫలమైన శ్రీరామ్‌ని ప్రాణంగా పెంచుకుంది.

టీచర్ ట్రైనింగ్ పూర్తి చేసి గవర్నమెంటు జాబ్ సంపాదించుకుంది. తనకున్నంతలోనే ఏ లోటూ లేకుండా చూసుకునేది. కొడుకుని ఇంజనీరింగ్ చదివించింది. శ్రీరామ్ కూడా చక్కగా చదువుకుని పెద్ద కంపెనీలో జాబ్ సంపాదించుకుని తల్లి ఇష్టపడిన మౌనికనే వివాహం చేసుకున్నాడు.

మౌనిక కూడా మంచి సంప్రదాయంగల కుటుంబంలో పెరిగిన అమ్మాయి కావడంతో ఆ ఇంట్లో చక్కగా కలిసిపోయింది.

శ్రీరామ్ మంచి కొడుకే కాదు, మంచి భర్త కూడా. భార్యతో ప్రేమగా ఉంటాడు, తల్లి తన కోసం పడిన కష్టాలన్నీ వివరించి ఆమెను ప్రేమగా చూసుకోవాల్సిన బాధ్యత మనదే అని చెప్పాడు. మౌనిక అత్తగారితో అణుకువగా వుంటూనే చేరికయింది.

అందరిళ్లల్లో వున్న అత్తాకోడళ్ల తగాదాలు ఆ ఇంట్లో కనిపించవు శ్రీరామ్‌కి. ఒక కొడుకు పుట్టాడు. తేజ పుట్టింది మౌనికకే అయినా పెరిగింది జానకమ్మ ఒళ్లోనే.

వాడు లేచింది మొదలుకుని పడుకునేవరకూ సర్వం నాయనమ్మే చేయాలి. బ్రష్ చేయించి, స్నానం చేయించడం, బ్రతిమాలుతూ టిఫిన్ తినిపించడం, స్కూల్‌కి పంపించడం... ఇవన్నీ అయ్యాకే ఆవిడ రిలాక్సవుతుంది. మళ్లీ స్కూల్ నుండి వచ్చాక హోమ్‌వర్క్ చేయించడం, ఆడించడం, భోజనం తినిపించడం, కథలు చెబుతూ నిద్ర పుచ్చడం అన్నీ ఆమె పనులే.

ఆవిడ రిటైర్ అవడం, తేజ పుట్టడంతో తేజనే ఆమెకు లోకమయ్యాడు. తేజ స్కూల్ నుండి రాగానే అమ్మ కనబడకపోయినా కంగారు పడడు.

కానీ నానమ్మ కనిపించకపోతే అల్లాడిపోతాడు. తేజ సెకండ్ స్టాండర్డ్ చదువుతున్నాడు. ప్రతీ పరీక్షలో తేజకే ఫస్ట్‌ర్యాంక్ వస్తుంది. బెస్ట్ స్టూడెంట్‌గా కూడా పేరు తెచ్చుకున్నాడు. ఇదంతా జానకమ్మగారి పెంపకమేనని శ్రీరామ్, మౌనికలు కూడా అనుకుంటూ ఉంటారు.

గత కొన్నేళ్లుగా జానకమ్మగారికి తరచుగా త్రోట్ ఇన్‌ఫెక్షన్ వస్తోంది. తమ కాలనీలో వున్న డాక్టర్‌వద్ద మందులు వాడితే తగ్గిపోతుంది. కానీ మళ్లీ వస్తోంది. ఆవిడ క్రమబద్ధమైన అలవాట్లు ఇంతకాలం ఆమెను ఆరోగ్యవంతురాలిగా ఉంచాయి.

"ఒకసారి స్పెషలిస్టుకి చూపిద్దాం" అని గొడవ చేయడంతో వారం క్రితం హాస్పిటల్‌కు వెళ్లారు. డాక్టర్‌గారు అన్నిరకాల పరీక్షలు చేయించి మందులు వ్రాసిచ్చాడు.

డాక్టర్‌గారితో మాట్లాడి వచ్చిన తరువాత కొడుకుతో "ఎందుకురా ఇంత హడావిడి చేస్తున్నారు" అంది.

"ఏమీ లేదమ్మా. ఇన్‌ఫెక్షన్ ఎక్కువగా ఉందని ఎక్స్‌రేలు తీయిస్తున్నారు. కంగారు పడకు" అన్నాడు.

ఇంటికి వెళ్తున్నప్పుడు దారిలో కొడుకు చేయి పట్టుకుని "ఏమయింది నాన్నా? ఎందుకలా ఉన్నావు? ఏమన్నాడు డాక్టరు?" అంది.

చిన్నబోయినట్లున్న ముఖానికి నవ్వు పులుముకుని "ఏమీ లేదమ్మా" అని మాట మార్చాడు.

మంచినీళ్ల గ్లాసుతో అత్తగారి పక్కన కూర్చుని "డాక్టర్‌గారు ఏమన్నారండీ" అని మౌనిక హాల్లో సోఫాలో రిలాక్సవుతున్న ఆవిడను అడిగింది.

"నేను బాగానే ఉన్నాను కానీ శ్రీరామ్ ఎందుకో డల్‌గా ఉన్నాడు. వాడి సంగతి చూడమ్మా" అందావిడ.

రూమ్‌లోకెళ్లింది మౌనిక. శ్రీరామ్ అటు తిరిగి పడుకుని ఉన్నాడు.

"ఏంటండీ" అంటూ మీద చెయ్యి వేసిన మౌనిక వైపుతిరిగి ఆమె చేతులలో ముఖం దాచుకున్నాడు. ఏడుపు పైకి వినిపించకుండా ఏడుస్తున్నాడు.

ఒకరోజు మౌనిక మనసులో ఒక ఆలోచన వచ్చింది.

తేజ ఎప్పుడూ ఆవిడ దగ్గరే ఉంటాడు. క్యాన్సర్ అంటువ్యాధి కాదు కానీ పసివాడు ఆవిడకు ఎప్పుడూ చేరువగా ఉండడం మంచిదికాదేమో అనిపించేది.

ఆమెలోని తల్లి మనసు ఆ ఆలోచన నుండి ఆమెను తినేస్తుంది. తేజను నాయునమ్మకు దూరంగా ఉంచాలనీ, తనకు అలవాటు చేసుకోవాలని ప్రయత్నించసాగింది.

ప్రతి ప్రయత్నం వాడిని ఆమెకు మరింత దగ్గర చేసాయి. వాడిని విసుక్కోవడం, కసురుకోవడం కూడా చేయసాగింది.

ఇదంతా జానకమ్మగారి దృష్టిలో పడకపోలేదు. ఎప్పుడూ లేనిది కోడలు ప్రవర్తన ఇలా ఉందేంటి అని ఆలోచించింది ఆవిడ.



కాసేపటి తరువాత

"అమ్మకు త్రోట్ క్యాన్సర్ అన్నారు డాక్టర్‌గారు. మెడిసిన్స్‌తో కొంతకాలం మేనేజ్ చేయువచ్చు అన్నారు. నాన్నగారు లేకపోయినా ఆయన లేని లోటు తెలియకుండా చాలా కష్టాలుపడి నన్ను పెంచింది. నాకోసం తన జీవితాన్నే త్యాగం చేసింది. అమ్మను సుఖపెట్టాలి అనుకున్నా. కానీ విధి మళ్లీ ఆమెను చిన్నచూపు చూసింది. అమ్మకు ఈ విషయం ఇప్పుడే చెప్పవద్దు. అమ్మను జాగ్రత్తగా చూసుకో" కన్నీళ్లతో చెప్పాడు.

"సరే... మీరు ఆ విషయంలో దిగులు పడవద్దు" అంది మనస్ఫూర్తిగా.

మరుసటిరోజు నుండి వంట పనిలో సహాయానికి రాబోయిన అత్తగారిని రానివ్వలేదు. 'రెస్ట్ తీసుకోండి' అంటూ గొడవ చేసింది. తేజ పనులు మాత్రం చేయకుండా ఆపలేకపోయింది. వాడూ వినలేదు. ఆవిడా ఊరుకోలేదు.

"ఇల్లు వచ్చేసిందమ్మా" అన్న ఆటోవాడి మాటలకు ఈ లోకంలోకి వచ్చిన మౌనిక మీటర్ చూసి డబ్బులు ఇచ్చేసి ఇంట్లోకి వచ్చింది.

***

రోజులు గడుస్తున్నాయి. మౌనికకు అత్తగారిని చూస్తుంటే క్యాన్సర్ అనే మహమ్మారి పేరే కనిపిస్తోంది.

ఆవిడకు అన్ని సపర్యలు చేస్తోంది. నీరసంగా ఉన్నా మందులు వాడడంతో ఆవిడ బాగానే ఉన్నారు.

"నన్ను కూడా కాస్త పని చేయనియ్యవమ్మా. నాకీ సపర్యలు వద్దు" అంటుంటారు అప్పుడప్పుడు.



కొడుకు ఈమధ్య దిగులుగా ఉండడం, తనతో ఎక్కువ సమయం గడపడం, కోడలి వైఖరి అన్నీ పొందుపరిస్తే తనకేదైనా అనారోగ్యమా అనే అనుమానం వస్తోందామెకు.

అడిగినా వీళ్లు చెప్పరు. డైరెక్టుగానే అడుగుదాం అని నిర్ణయించుకుందామె.

★★★

శనివారం అలవాటు ప్రకారం గుడికి వెళ్లిన మౌనికకు బయట భిక్షగాళ్లంతా గుమిగూడి ఉండడం కనిపించింది.

దగ్గరకు వెళ్లి చూసింది.

కొత్తగా వచ్చిన ముసలావిడ కళ్లు తిరిగి పడిపోయిందని అక్కడివాళ్లు చెప్పారు.


## గురుగ్రహానికి చిన్నరోజు

భూమధ్య రేఖ చుట్టుకొలత 25 వేల మైళ్లయితే గురుగ్రహం మధ్య రేఖ చుట్టుకొలత 280 వేల మైళ్లు. భూమికంటే ఎన్నోరెట్లు పెద్దదైన



గురుగ్రహం తన చుట్టూ తాను తిరగడానికి (అంటే ఒకరోజుకి) మన లెక్కల్లో చెప్పాలంటే 55 నిముషాలు పడుతుంది.

-తటవర్తి




'పాపం అడుక్కునే వ్యక్తిలాగా ఉండదు. బ్రతికి చెడిన వ్యక్తి కావచ్చు'' అని ప్రతి వారం ఆమెను చూసినప్పుడు మౌనికకు అనిపిస్తూ ఉంటుంది. పర్సులో నుండి రెండువందలు తీసి ఒక పెద్దాయనకిచ్చి దగ్గరున్న హాస్పిటల్‌కు తీసుకెళ్లమని చెప్పి మౌనిక లోపలకు వెళ్లిపోయింది.

గుడిలోకెళ్లినా కూడా ఆ ముసలమ్మే కళ్లల్లో మెదులుతోంది. తను చూసినప్పుడల్లా ఆ కళ్లల్లో అడుక్కోవడానికి చేయి సాచిన ప్రతిసారీ సంకోచం, మొహమాటం కనిపిస్తాయి. దారిద్ర్యానికి అనారోగ్యం కూడా ఆమెకు జత చేసాడు ఆ దేవుడు అని బాధ పడింది. ఆమె త్వరగా కోలుకోవాలని దణ్ణం పెట్టుకుని బయటకొచ్చి మిగిలిన బిచ్చగాళ్లను ఆమెను తీసుకెళ్లారా అని అడిగింది.

'దయగల తల్లి' అని ఆమె ఔదార్యానికి వాళ్లు చేతులెత్తి నమస్కరించారు.

ఇంటికి వచ్చాక జరిగినదంతా అత్తగారికి కూడా చెప్పింది మౌనిక.

కోడలి ఔదార్యానికి ఆవిడ మనసులోనే గర్వపడింది.

★★★

మరుసటిరోజు తేజకి ఒళ్లు వెచ్చబడింది. అది చూడగానే మౌనికకు కంగారు ఎక్కువయింది.

ఒకవేళ నా ఊహ నిజం కాదుకదా. అత్తగారి రోగం వీడికి అంటుకుందేమో అనే భయంతో నిలువెల్లా వణికిపోయింది. హాస్పిటల్‌కు శ్రీరామ్‌ను తీసుకెళ్లారు.

సాయంత్రంకల్లా మామూలుగానే ఆడుకున్నాడు. కానీ మౌనిక మనస్సులో నాటుకున్న విషబీజం నిముష నిముషానికి పెద్దదవుతోంది. చాలా సేపు ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చింది.

అత్తగారిని ఓల్డ్ ఏజ్ హోమ్‌లో చేర్పించాలని, నిదానంగా శ్రీరామ్‌తో మాట్లాడాలని అనుకుంది. అనుకుందేగానీ అడగడానికి ధైర్యం చాలడంలేదామెకు.

అలా అలా మళ్లీ శనివారం వచ్చింది. గుడికి వస్తూనే మౌనిక ముసలమ్మ కోసం చూసింది. కనిపించలేదు. మనసు కీడు శంకించి అక్కడున్న వాళ్లను అడిగింది.

"మీ దయవల్ల కోలుకుంటోందమ్మా. కానీ ఆ రోజు నుండి రావడం లేదు'' అని చెప్పారు.

తేలిగ్గా ఊపిరి పీల్చుకుని లోపలకు వెళ్లిఅర్చన చేయించి మండపంలో కూర్చుంది.

"అమ్మగారూ'' అన్న పిలుపుతో తలెత్తింది మౌనిక.

కాస్త దూరంలో వెంకటగిరి చీరలో నీట్‌గా ఉన్న అడుక్కునే ముసలమ్మ కనిపించింది.

అయోమయంగా చూసి ఇలా కూర్చోమని చేయి చూపించింది. వచ్చి కూర్చుందామె.

"మీరు చేసిన సహాయానికి కృతజ్ఞతలు తెలుపుకుందామని వచ్చానమ్మా''

"మొన్నటివరకూ ఆ రూపమేంటి అవ్వా... ఇప్పుడు...'' అంటూ ఆగిపోయింది మౌనిక.

"నాదొక పెద్ద కథమ్మా. మీకు ఓపిక వుందంటే చెప్తాను'' అంది.

"చెప్పు అవ్వా. నాకు నీవంటే ఎందుకో ప్రత్యేకమైన అభిమానం ఏర్పడింది''

"అది నా అదృష్టం తల్లీ. చిన్నదానివయినా పెద్ద మనసున్న దానివి.

నీకు చెప్పడం నాకు బరువు దిగినట్టుగా ఉంటుంది'' అంటూ మొదలుపెట్టింది.

"నా పేరు సుగుణ. మా ఆయన రాఘవరావు. మున్సిపల్ ఆఫీసులో క్లర్కుగా పని చేసేవారు. మాకు ఒక్కడే కొడుకు రాజేష్. వాడిని ఏ లోటూ లేకుండా పెంచాలని మాకు ఇంక పిల్లలు వద్దనుకున్నాం.చిన్న ఉద్యోగస్థుడయినా మావారిది పెద్ద మనసు. ఆయన పరిధిలోనే సహాయపడేవారు అందరికీ.

వారి మంచితనం ఆయనను ఈ లోకంలో ఎక్కువకాలం జీవించనివ్వలేదు. ఆక్సిడెంట్ నుండి కాపాడలేదు. రాజేష్ ఎమ్‌సిఎ చదువుతున్నప్పుడు మావారు చనిపోయారు. ఇన్సూరెన్స్ డబ్బులు, జాబ్ తాలూకు డబ్బులతో రాజేష్ చదువు పూర్తి చేసాడు. మంచి ఉద్యోగం వచ్చింది. డబ్బున్న అమ్మాయిని ప్రేమించి ఇల్లరికం వెళ్లిపోయాడు. నన్ను వాళ్లింటికి తీసుకెళ్లారు.

కొడుకు ప్రయోజకుడు అయ్యాడుకదా, ఇన్నాళ్లు పడిన కష్టాలు తీరి వాడి నీడలో జీవితం హాయిగా గడుపుదామనుకున్నా నాకు నిరాశే ఎదురయింది.

మా కోడలు కళ్లకు నేను ఆనలేదు. నా కొడుకు ఆమె చేతిలో కీలుబొమ్మ అయ్యాడు. భార్య ఎదురుగా నాతో మాట్లాడడానికి కూడా భయపడేవాడు. నన్ను 'తిన్నావా' అని అడిగే మనిషి కూడా కరువయ్యారు. కాలం గడిచేకొద్దీ ఆ ఇంట్లో నా స్థానం పనిమనిషికన్నా హీనంగా దిగజారింది. బాగా దగ్గు రావడంతో ఉక్కిరిబిక్కిరయ్యేదాన్ని. డాక్టర్ దగ్గరకు తీసుకువెళ్లడానికి కూడా నా కొడుకు భార్యకు భయపడి చాటుగా మందులు తెచ్చిచ్చాడు. నాకు క్షయవ్యాధి అని అనుమానించి వృద్ధాశ్రమంలో చేర్పించమని చెప్పింది మా కోడలు.

మందులకు, ఖర్చులకు మొదట్లో డబ్బులిచ్చేవాడు రాజేష్. తరువాత తరువాత తను రావడం మానేసి గుమస్తాతో డబ్బులు పంపేవాడు. ఇంకొంత కాలానికి అదీ మానేసాడు. హోమ్ అధికారులు మంచితనంతో కొద్దికాలం ఉండనిచ్చారు. తరువాత బయటకు వచ్చేసిన నాకు ఇదివరకు మా ఇంట్లో పని చేసే లక్ష్మి కనిపించింది. నా పరిస్థితికి జాలిపడి తన ఇంటికి తీసుకువెళ్లింది.

లక్ష్మిని భర్త వదిలేస్తే నేను ఆశ్రయమిచ్చాను ఒకప్పుడు. ఆ విశ్వాసం తోనేతను నా కష్టకాలంలో ఆదుకుంది. తను కష్టపడినంతకాలం ఏ సమస్య లేకపోయింది. నా దురదృష్టంకొద్దీ లక్ష్మికి పక్షవాతంవచ్చి గత నాలుగునెలలుగా మంచంమీదే వుంది. లక్ష్మి మందులకు, తిండికి డబ్బులకోసం పని చేద్దామని ప్రయత్నించినా నాకు ఎక్కడా పని ఇవ్వలేదు. గత్యంతరంలేక అడుక్కుంటున్నాను.

మొన్న నేను పడిపోయినప్పుడు వెళ్లిన హాస్పిటల్‌లో డాక్టర్ మరెవ్వరో కాదు, మావారు సహాయం చేసి ఫీజులు కట్టగా చదువుకున్న అబ్బాయి. నన్ను గుర్తు పట్టి తన ఇంటికి తీసుకువెళ్లాడు. తన భార్యకు నేనెవరో చెప్పి "వీరి దయవల్లే నేనీ స్థితికొచ్చాను'' అంటుంటే నాకళ్లవెంట జలజలా నీళ్లు కారిపోయాయి.

నా పరిస్థితి అర్థం చేసుకుని పెద్దదిక్కుగా తన దగ్గరే ఉండమన్నాడు. కన్నకొడుకు వద్దనుకున్నా కొద్దిపాటి సహాయం పొందినందుకు ఆశ్రయమిస్తానన్నందుకు ఆనందించినా నేను అంగీకరించలేదు.

లక్ష్మి సంగతి చెప్పాను. నా స్వార్థంతో నేను అతని దగ్గరే వుంటే లక్ష్మికి అన్యాయం చేసినట్లు అవుతుందని అనడంతో మా ఇద్దరినీ హోమ్‌లో చేర్పిస్తాననీ, ట్రీట్‌మెంట్ ఇస్తాననీ అన్నాడు. కొంతకాలం సహాయం తీసుకోకతప్పదు. ఆరోగ్యం కుదుటపడితే ఎక్కడయినా పని చూసుకుంటానమ్మా. మీరు చేసిన మేలు నేను జన్మజన్మలకూ మరచిపోను'' అంది చేతులు జోడిస్తూ కన్నీళ్లతో.

వింటున్న మౌనిక కళ్లు నీటితో నిండిపోయాయి. సుగుణ బదులు జానకమ్మ కనిపిస్తోంది తనకు. తనెంత పొరపాటుగా ఆలోచించిందో అర్థమయింది.

"మీలాంటివాళ్లు, డాక్టర్ బాబు లాంటివాళ్లు ఉండబట్టే ఇంకా ఈ రోజుల్లో కూడా మంచితనం అనే మాట వినబడుతోందమ్మా.'' అంది సుగుణ.

"నేను అప్పుడప్పుడు నిన్ను చూడడానికి వస్తానవ్వా'' అంటూ పరుగులాంటి నడకతో ఇంటికి బయలుదేరింది మౌనిక.

'నీ పొగడ్తలకు నేను నిజంగా అనర్హురాలినవ్వా?' అని మనసులో అనుకుంది.

★



## పాపం నిర్మాత

ఐశ్వర్యారాయ్ నటించిన 'సర్కార్ రాజ్' సినిమాలో కోట్లకి పడగలెత్తిన ఓ బిజినెస్ వుమన్ పాత్ర పోషించిన ఐశ్వర్యారాయ్ తన పాత్ర స్టయిల్‌కి, హుందాతనానికీ తగ్గట్టుగా వుండేలా ఖరీదైన సన్‌గ్లాసెస్‌ని తనే స్వయంగా ఎన్నుకుందిట. వీటికిగాను పది లక్షల రూపాయలు ఖర్చైందిట. ఈ సొమ్ముని నిర్మాతే ఒక్కమాట కూడా మాట్లాడకుండా చెల్లించాడుట.

